రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి


అధికారులతో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

డోర్నకల్, సెప్టెంబర్ 14 : రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించొద్దని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ముల్కలపల్లి నుంచి తిరుమలాయపాలెం వెళ్లే బ్రిడ్జి, ప్రవాహానికి కొట్టుకుపోయిన ఆకేరు వాగు బ్రిడ్జి, పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు దెబ్బతిన్న రోడ్లును వెంటనే మరమ్మతు చేయాలని సూచించారు. తిరుమలాయపాలెం బ్రిడ్జి నుంచి రమణా తండాకు వ్యవసాయ భూముల వద్దకు వెళ్లే రోడ్డు పూర్తిగా వరద ఉధృతికి కొట్టుకుపోయిందని, భూములకు వద్ద పశువులు గాని, ట్రాకర్లు, ఎరువులు తీసుకెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని వెంటనే మరమ్మతు చేయించాలని రైతులు ఆయనకు వినతి పత్రం అందజేశారు. దీనికి మంత్రి స్పందించి వెంటనే మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రిని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రుక్మాంద రావు, డీటీ వీరన్న, పంచాయతీ కార్యదర్శి శశిధర్, నాయకుడు జగదీశ్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో బీఆర్ఎస్ వార్డు కార్యదర్శి మృతి

పాడె మోసిన మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

పాడె మోస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 14 : మానుకోట మున్సిపల్ 16వ వార్డు బీఆర్ఎస్ కార్యదర్శి బానోత్ వెంకట్రామ్ అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల్లో పాల్గొని వెంకట్రామ్ పాడె మోసి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎండీ ఫరీద్, నాయకులు ఉన్నారు. అలాగే, పట్టణ కేంద్రంలోని సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్లపు సోమయ్య భార్య సావిత్రి మృతిచెందగా ఆమె చిత్ర పటానికి శంకర్‌నాయక్ పూల మాల వేసి, నివాళులర్పించారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ

రవిని పరామర్శిస్తున్న రెడ్యానాయక్

మరిపెడ, సెప్టెంబర్14 : రాంపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాంపెల్లి రవి అనారోగ్యంతో వరంగల్ లోని దవాఖానలో చికిత్స పొంది, గ్రామానికి తిరిగి రాగా, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అతడిని పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు ఆయూబ్‌పాషా, రాంపెల్లి వెంకన్న, చంద్రయ్య, రంజిత్, బుచ్చిరాములు, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★LAB TECHNICIANS-BOYS, ★PHARMACY BOYS (మందుల షాపు) ★OT BOYS కావలెను. సంప్ర : Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. 12 to 2 PM.
NTW-0427

★Walk in Interview for Assistant Security Officer, Security for CCTV Monitoring. Cont: 7337313271, 9949499959
NTW-000

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-000

PLOT FOR SALE



★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

★క్లియర్ టైటిల్ (45W X 54D) వెస్ట్ ఫేస్, LRS & బోర్ సౌకర్యం కలిగిన KUDA ప్లాట్ అమ్మబడును. KU బైపాస్ 100 ఫీట్ రోడ్‌కు 100 మీటర్ల దూరంలో, రెడ్డి కాలనీ, హన్మకొండ. 9348489945.
NT-332518

CHANGE OF NAME

I, **ABDUL MASOOD MOHD** Date of Birth **10-06-1970** (New Name) previously called **ABDUL MASOOD** D.O.B.: **10-06-1968** (Old Name) and Residing at H.No 15-2-368, Rangampeta, Warangal District-506 007, Telangana, ndia,, and solemby declare,

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

EDUCATION

★గీజుబాయ్ సెట్విన్ వారి PPTTC దసరా ట్రైనింగ్ ప్రోగ్రాం ప్లే వే మెథడ్ బోధన, అక్టోబర్-2 నుండి ప్రారంభం. ట్రైనింగ్‌కి హాజరై SETWIN ద్వారా సర్టిఫికెట్ & ఉద్యోగం పొందండి. సెల్: 7382733795, 9491818630, HNK.
NTW-14951

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

గార్ల : వైద్య శిబిరంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న వైద్యులు

గార్ల, సెప్టెంబర్14 : మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన సమీపంలో శనివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. మొత్తం 650 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 150 మందికి రక్త పరీక్షలు చేశారు. అనంతరం 250 మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో శ్రీసత్య లయన్స్ కంటి హాస్పిటల్, చారిటబుల్ ట్రస్ట్, టేరాడేటా స్వచ్ఛంద సంస్థ, జనహితసేవా ట్రస్ట్, సుశ్రుత ఫౌండేషన్, ముల్కనూర్ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో మురళీధర్, సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరాములు, సొసైటీ చైర్మన్ వండ్లమూడి దుర్గాప్రసాద్, డాక్టర్ సురేశ్, డాక్టర్ రెడ్డినాయక్, డాక్టర్ శ్రీధర్‌గౌడ్, డాక్టర్ సుశ్రుత, డాక్టర్ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి కిషన్ నాయక్, డాక్టర్ కిరణ్, డాక్టర్ జ్యోతి, టేరాడెటా గణేశ్, డాక్టర్ హన్మంతరావు, డాక్టర్ అన్నపూర్ణ పాల్గొన్నారు. కాగా, మెగా వైద్య శిబిరానికి సురేఖ మెడికల్ స్టోర్స్ యాజమాని కమల్ అగర్వాల్ రూ.6,500 విలువైన మందులను ఉచితంగా అందజేశారు. వైద్య శిబిరానికి అవసరమైన మందులు ప్రభుత్వ దవాఖానలో లేకపోవడంతో డాక్టర్ల అభ్యర్థన మేరకు మందులు అందజేసి ఔదార్యం చాటుకున్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

మరిపెడ : మున్సిపల్ కేంద్రంలోని కొత్తతండా, వీరారం, బాలింధర్మారం, ఉల్లెపల్లి గ్రామాల్లో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో 150 మందికి వైద్యపరీక్షలు చేసి, మందులను అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రవి కుమార్ మాట్లాడుతూ జ్వరం, ఒంటి నొప్పులు ఇతర వ్యాధి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు స్వామి, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, సిరి, కృష్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

పెద్దవంగర, సెప్టెంబర్14 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వరర్తిస్తున్న ఉపాధ్యాయుడు జీ రవి కుమార్(46) శనివారం గుండెపోటుతో మృతిచెందారు. ఈ మేరకు అతడి మృతదేహంపై ఎంఈవో రాము, ఎంఎన్‌వో శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి విద్యాశాఖ నుంచి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

మరిపెడ సెప్టెంబర్14 : ఉరివేసుకుని ఓ యువతి ఆత్యహత్య చేసుకుంది. ఎస్సై సంతోష్ కథనం ప్రకారం.. మున్సిపల్ కేంద్రంలోని మండుల కాలనీకి చెందిన తులసి(19)కి ఇటీవల పెండ్లి నిశ్చయమై, ఎంగేజ్‌మెంట్ అయింది. అయితే, వివాహానికి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో మనస్తాపం చెందిన తులసి ఉరి వేసుకుంది. తల్లి స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పురుగు మందు తాగి మహిళ ..

డోర్నకల్, సెప్టెంబర్ 14 : పురుగుల మందు తాగి ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన డోర్నకల్ మున్సిపల్ పరిధిలోని లచ్చ తండాలో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై వంశీధర్ కథనం ప్రకారం.. లచ్చ తండాకు చెందిన తేజావత్ బీబూ(60) సుభాష్ స్ట్రీట్‌కు చెందిన లింగపల్లి రాజేశ్ ఇంట్లో పని చేస్తుంటుంది. కాగా, రాజేశ్ అతడి భార్య ఇంట్లో రూ.15 వేలు పోయాయని, వాటిని బీబూ తీసిందని గొడవ పడి, దాడి చేశారు. దీంతో మనస్తాపానికి గురైన బీబూ శుక్రవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగింది. కుమారుడు రమేశ్ గమనించి ఖమ్మం ఏరియా దవాఖానకు తరలించాడు. అక్కడే చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గల్లంతైన మృతదేహం లభ్యం

బయ్యారం సెప్టెబర్ 14 : మండలంలోని నామాలపాడు శివారుల్లో ఉన్న జిన్నాల వాగులో పడి గల్లంతైన వ్యక్తి మృతదేహం శనివారం దొరికింది. ధర్మపురం గ్రామానికి చెందిన పూనెం వెంకన్న(40) కొంత కాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి బహిర్భూమికి వెళ్లి, కాలు జారి ప్రమాదవశాత్తు వాగులో పడ్డాడు. పోలీసులు గాలింపు చేపట్టగా మృతదేహం లభ్యమైంది. మృతుడి భార్య శృతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీశ్ తెలిపారు.

మతిస్థితిమితం లేని వ్యక్తి అదృశ్యం

గార్ల, సెప్టెంబర్14 : మండల కేంద్రంలోని బెస్త బజార్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కాముని సారంగపాణి మతిస్థిమితం కోల్పోయి, 20 రోజుల క్రితం ఇంటి నుంచి బయటికి వెళ్లి అదృశ్యమైనట్లు ఎస్సై జానత్‌కుమార్ తెలిపారు. సారంగపాణి పదేళ్ల పాటు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశాడు. వివాహం జరిగిన కొన్నేళ్లపాటు సజావుగా ఉండగా, బిడ్డ పుట్టిన తర్వాత ఇరువురి మధ్య గొడవలు జరిగాయి. దీంతో సారంగపాణి మతిస్థిమితం కోల్పోయి, గార్లలోని తల్లిదండ్రుల వద్దకు చేరుకున్నాడు. ఐదేళ్లుగా ఇక్కడే ఉంటున్నాడు. ఆగస్టు 31న ఇంటి నుండి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో అతడి అన్నయ్య కాముని శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

గంగారం సెప్టెంబర్ 14 : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ 33కేవీ ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సురేశ్ తెలిపారు. ఫీడర్ మెయింటనెన్స్ పనులు చేస్తున్నందున సరఫరా నిలిలివేస్తున్నామని, ప్రజలు సహకరించాలి కోరారు.

నేటి నుంచి బస్సుల పునరుద్ధరణ

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 14 : జిల్లాలోని వివిధ మండలాలకు ఆర్టీసీ బస్సులను ఆదివారం నుంచి పునరుద్ధరించనున్నట్లు డిపో మేనేజర్ శివప్రాసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మానుకోట నుంచి ఖమ్మం వెళ్లే దారిలో ముల్కలపల్లి వద్ద తాత్కాలిక మరమ్మతు చేయించి బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. మానుకోట నుంచి సూర్యపేటకు ఎల్లంపేట క్రాస్ రోడ్, మరిపెడ బంగ్లా మీదుగా వెళ్లనున్నట్లు తెలిపారు.

వరద బాధితులకు సర్కారు సాయం

నెల్లికుదురు, సెప్టెంబర్ 14 : భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం రూ.16.72లక్షల ఆర్థికసాయం అందించినట్లు తహసీల్దార్ రాజు తెలిపారు. మండల వ్యాప్తంగా రావిరాల 143 మందికి, మేచరాజుపల్లి, ఎర్రబెల్లిగూడెం, పార్వతమ్మగూడెం గ్రామాల్లో ఆరుగురికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించినట్లు పేర్కొన్నారు.

మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో యువకుడి బలి

కంఠాయపాలెం గ్రామస్తుల ఆందోళన

ఆందోళన చేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు, (ఇన్‌సెట్‌లో)రమేశ్(ఫైల్

తొర్రూరు, సెప్టెంబర్ 14 : మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం ఓ యువకుడిని బలితీసుకుంది. రోడ్డుపై చెత్తాచెదారం ఉండడంతో బైక్ పైనుంచి యువకుడు జారిపడి మృతిచెందిన ఘటన శుక్రవారం మున్సిపల్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై ఉపేందర్ కథనం ప్రకారం.. మండలంలోని కంఠాయపాలెం గ్రామానికి చెందిన వీర బోయిన రమేశ్(30) ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 13న తొర్రూరుకు వచ్చి పనులు ముగించుకుని తిరిగి రాత్రి 7గంటల సమయంలో బైక్‌పై గ్రామానికి వెళ్తున్న క్రమంలో పట్టణ శివారులోని ఓ మామిడి తోట సమీపంలో రోడ్డుపై పడి ఉన్న పాత పరుపునకు బైకు తగిలి కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, బంధువులు దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. తొర్రూరు మున్సిపల్ అధికారులు రోడ్డుపై నిర్లక్ష్యంగా చెత్త, పాత పరుపులు పడేయడం వల్లే ఫీల్డ్ అసిస్టెంట్ మృతి చెందాడని గ్రామస్తులు, బంధువులు ఆరోపించారు. ఈ ఘటనపై మృతుడి సోదరుడు, కుమారుడు వీరబోయిన శ్రీపాల్ ఫిర్యాదు మేరకు మున్సిపల్ సిబ్బందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య రచన, కుమార్తెలు మహాన్విత, ఆరాధ్యలు ఉన్నారు. కాగా, మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే రమేశ్ మృతి చెందాడని ఆరోపిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో కంఠాయపాలెం గ్రామస్తులు, మృతుడి బంధువులు ఆందోళన చేపట్టారు. ఆందోళనకు మద్దతుగా సీపీఎం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. డంపింగ్ యార్డ్‌కు స్థలం కేటాయించినప్పటికీ కంఠాయపాలెం రోడ్డులో చెత్త వేసేందుకు మున్సిపాలిటీ వాహనాలు ఎందుకు వెళ్తున్నాయని ప్రశ్నించారు. వారి నిర్లక్ష్య ధోరణి కారణంగానే యువకుడు మృతి చెందాడని మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, సీపీఎం నాయకులు బొల్లం అశోక్ ఆరోపించారు. ఈ ఘటనకు మున్సిపల్ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని, తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. మృతుడి కుటుంబానికి రూ.20లక్షల పరిహారం, అతడి భార్యకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'పౌర హక్కులను హరిస్తున్న కాంగ్రెస్ సర్కార్'

బయ్యారం/మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 14 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పౌర హక్కులను హరించేలా వ్యవహరిస్తోందని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రఘునాథపాలెం వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణకు వెళ్తున్న సీఎల్‌సీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ జీ లక్ష్మణ్, కార్యదర్శి నారాయణ రావు, కే రవి, కుమారస్వామితోపాటు 12 మంది బృందాన్ని మణుగూరులో అరెస్టు చేయడం సరికాదన్నారు. అది నిజమైన ఎన్‌కౌంటర్ అయితే నిజనిర్ధారణ బృందాన్ని అనుమతించాలని డిమాండ్ చేశారు. పోలీసులు పక్కా పథకం ప్రకారం కాల్చి చంపడం వల్లనే ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, భీరెడ్డి సంగయ్య, కోనూరి యుగంధర్, ఎనుగుల మురళి, నిడికొండ మహేశ్ పాల్గొన్నారు. కాగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను, స్వేచ్ఛను హరించి వేస్తున్నాయని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న ఒక ప్రకటనలో ఆరోపించారు. పౌరహక్కుల నేతల అరెస్టులను ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు.

విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగంగా చేపట్టాలి

చిన్నగూడూరు : పనులను పరిశీలిస్తున్న అధికారులు

చిన్నగూడూరు/డోర్నకల్, సెప్టెంబర్14 : భారీ వర్షాలకు విద్యుత్ స్తంభాలు కూలిపోయి, అంతరాయం కలిగిన గ్రామాల్లో పునరుద్ధరణ పనులు వేగంగా చేపట్టాలని సీఈ కిషన్, ఎస్ఈ నరేశ్ అన్నారు. చిన్నగూడూరు శివారులో బ్రిడ్జి వద్ద ఆకేరు వరదతో కొట్టుకుపోయిన 33కేవీ లైన్‌ను శనివారం పునరుద్ధరించారు. పనులను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ పలు గ్రామాల్లో 200 కొత్త స్తంభాలను వేసి, 18 ట్రాన్స్‌ఫార్మర్లను రిపేరు చేసినట్లు తెలిపారు. మన్నెగూడెంలో రైతులు ఇబ్బందులు పడకుండా వేగంగా పనులు పూర్తి చేసి త్రీఫేస్ విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ నవ్య, ఎస్ఈ నిహాల్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, ముల్కలపల్లిలో ఆకేరు ఉధృతికి కొట్టుకపోయిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు పనులను సీఈ కిషన్ తనిఖీ చేశారు. ఆయన వెంట ఎస్ఈ నరేశ్, డీఈ విజయ్, ఏడీఈ రమేశ్, ఏఈ కిరణ్ ఉన్నారు.

5.70 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్టు

నెల్లికుదురు, సెప్టెంబర్ 14 : అక్రమంగా తరలిస్తున్న రూ.1.26లక్షల విలువైన 5.70కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తొర్రూరు సీఐ జగదీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ నుంచి బైక్‌పై ఇద్దరు వ్యక్తులు గంజాయిని తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు మండలంలోని రామకృష్ణ హైస్కూల్ క్రాస్ రోడ్డు వద్ద శనివారం ఎస్సై చిర్ర రమేశ్ బాబు ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన నరేంద్ర కేలా, బాపన్ రాయ్ తొర్రూరు వైపు వస్తుండగా వారి బైక్‌ను ఆపి తనిఖీ చేయగా సీటు కింద గంజాయి దొరికింది. దాన్ని హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. దీంతో గంజాయిని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని, ఇద్దరిని కోర్టులో హాజరు పర్చినట్లు సీఐ తెలిపారు. నిందితులను పట్టుకున్న నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేశ్ బాబు, పోలీసు సిబ్బందిని ఎస్పీ సుధీర్ రాంనాత్ కేకన్ ఫోన్‌లో అభినందించినట్లు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గంగారం, సెప్టెంబర్ 14 : అక్రమంగా తరలిస్తున్న 6.50క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని ఎస్సై రవికుమార్ స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం రొంపేడు గ్రామానికి చెందిన ఐదుగురు శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసి తరలిస్తుండగా పెద్ద ఎల్లాపురం గ్రామ సమీపంలో వారిని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బియ్యంతో పాటు వాహనాన్ని సీజ్ చేసి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

నిరంతర పోరాట యోధుడు సీతారాం ఏచూరి

కురవి/ఇనుగుర్తి/మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 14 : పీడిత ప్రజల ఆశాజ్యోతి, సీపీఎం అలిండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి నిరంతర పోరాట యోధుడని పార్టీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు ఆకుల రాజు అన్నారు. శనివారం కురవిలోని సీనియర్ నాయకుడు ఆమెడ నాగయ్య అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారం ఏచూరి చేసిన పోరాటాలను కొనియాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి మలేడి కోటయ్య, నాయకులు కట్ల కృష్ణయ్య, మాలోత్ కిషన్, గంధసిరి జ్యోతి బసు, వీరేందర్, సరోజ, వినోద, మల్లమ్మ, నాగమణి, అరుణ, నాగమ్మ, రాము, ఉప్పమ్మ, భాగమ్మ పాల్గొన్నారు. అలాగే, ఇనుగుర్తిలో సీపీఎం జిల్లా నాయకుడు గంజి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కావటి నర్సయ్య, కంచరబోయిన వెంకన్న, తోట యాకమ్మ, అమర్, ఆవుల ఉప్పలయ్య, జెన్నయ్య పాల్గొన్నారు. మహబూబాబాద్‌లోని సీపీఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీతారం ఏచూరి చిత్ర పటం వద్ద పూల మాల వేసి నివాళులర్పించారు. గుగులోత్ సూర్య, ప్రకాశ్, జ్యోతి, వీరేందర్, మహేశ్, ప్రమీల, వినయ్ పాల్గొన్నారు. అలాగే, సీతారాం ఏచూరికి టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, షేక్ యాకూబ్, కృష్ణ మూర్తి, లక్ష్మయ్య, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎడ్లబండిపై ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకెళ్తున్న గ్రామస్తులు

టాన్స్‌ఫార్మర్ బిగించడంలో అధికారుల నిర్లక్ష్యం

సమస్యను పరిష్కరించుకున్న గ్రామస్తులు

నెల్లికుదురు, సెప్టెంబర్ 14 : రక్షిత మంచినీటి బావికి ట్రాన్స్‌ఫార్మర్ బిగించకపోవడంతో మునిగలవీడు ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. ఇటీవలి వరదలతో బావి పూర్తిగా మునిగిపోయింది. ప్రత్యామ్నాయంగా దేవునిమాన్యం బావికి ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించి సమస్యను పరిష్కరించడంలో విద్యుత్, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం వల్ల 20 రోజులుగా కష్టాలు తప్పడం లేదు. చేసేదేమీ లేక గ్రామస్తులు నల్లాని ప్రవీణ్‌రావు, తుప్పతూరి రమేశ్, అచ్చ రమేశ్, పిప్పల సోమయ్య, మురళి, కొమ్మనబోయిన శ్రీశైలం, రాస సతీశ్, దుబ్బెల మల్లయ్యలు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎడ్లబండిపై తీసుకెళ్లి బావికి బిగించి తాగునీటి సమస్యను పరిష్కరించుకున్నారు.

కొడుకుకు తలకొరివి పెట్టిన తల్లి

కొడుకు అంత్యక్రియల్లో తల్లి చంద్రకళ

కురవి, సెప్టెంబర్ 14 : మహబూబాబాద్‌లో గత నెల 28న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జంగాల సంతోష్(38) చికిత్స పొందుతూ మృతిచెందిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి సంతోష్ మృతదేహంతో మహబూబాబాద్‌లో రాస్తారోకో చేయగా, పోలీసుల హామీతో రాస్తారోకో విరమించారు. శనివారం మధ్యాహ్నం సంతోష్ మృతదేహాన్ని కురవికి తీసుకొచ్చారు. సంతోష్‌కు భార్య, 9 నెలల పాప సత్యశ్రీ ఉంది. సంతోష్ తండ్రి కూడా 20 ఏళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. చివరికి తల్లి చంద్రకళ కుమారుడి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించింది. ఆ దృశ్యం చూసిన ప్రతి ఒక్కరి మనసు కదలించింది.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

తలకొరివి పెడుతున్న కూతురు పల్లవి

దంతాలపల్లి, సెప్టెంబర్ 14 : తండ్రి గుండెపోటుతో మృతి చెందగా కుమారులు లేకపోవడంతో కూతురే తలకొరివి పెట్టిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన కొమ్ము ఉపే